

# శిక్షాస్మృతి

టి.వి. రత్నావళి

గంట తొమ్మిదిన్నర అయింది. ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీమతి ఇందిరాదేవిగారి కారు కాలేజీ సందులోకి మళ్ళింది. వీధంతా రెండు వైపులా కాలేజీ అమ్మాయిలు ... సీతాకోక చిలుకల్లా ముస్తాబయి పుస్తకాల్ని హస్తభూషణంగా ధరించి వొయ్యారంగా నడిచివెడుతున్నారు. వాళ్ళ వెనకాలే కాలేజీ కుర్రాళ్ళు సైకిళ్ళమీద, కాలినడకతో జట్లు జట్లుగా వాళ్ళని ఫాలో అవుతున్నారు బాడీగార్డ్స్‌లా ముందూ వెనకాలానూ. మొగపిల్లల కాలేజీకి వెళ్ళడానికి రోడ్డుకి తిన్నగానే వెళ్ళిపోవాలి...కానీ అలా వెళ్ళిపోవడంలో అందమేముంది?...ఆడపిల్లల్ని కాలేజీ గేటుదాకా సాగనంపి మరీ వెడతారు. హుషారుగా...ఈలలు వేసుకుంటూ...ఆ వయస్సు, ఆ జీవితం మళ్ళీరాదు గదా!...ఆ రోడ్డంతా ఒక పూలతోట ... ఆ తోటలో గులాబీల మీద తుమ్మెద ఝుంకారాలు చేస్తూన్న...గండు తుమ్మెదల్లా ... బయలుదేరుతుంది దండు...చూడడానికయితే కళ్ళ వేడుకగానే ఉందిగానీ...ఇంటిదీపం కదా అని ముద్దుపెట్టుకుంటే మూతి కాలుతుందన్నట్లుంది. అనుభవానిక అగాధమే! యవ్వనం తీరే అంతేనేమో మరి! ఇందిరాదేవిగారి ఆలోచనలు పూర్తికాకుండానే ఆమె కారు అర నిముషంలో వాళ్ళందరినీ దూసుకుంటూ కాలేజీ గేటులోకి తిన్నగా వెళ్ళిపోయింది. ఆ కారు వెనకాలే సైకిళ్ళు పరుగెట్టాయి. అమ్మాయిలు కూడా గలగలమంటూ గేటులోకి దూరిపోయారు ఎవరిమటుకు వాళ్ళు తోకలు ముడుచుకుని.

ఆ ఊళ్ళో వుమెన్స్ కాలేజీకి మంచిపేరుంది. లేడీ లెక్చరర్సంతా ఫస్టుక్లాసు వాళ్ళేగానీ... తక్కువ వాళ్ళకి అక్కడ స్థానమే లేదు! రిజల్ట్సు కూడా సెంట్ పెర్సెంటు రావాల్సిందే!... పైగా చాలమందికి ఫస్టుక్లాసులు, సెకండుక్లాసులూను. అరనరిగానయినా ప్యాసవుతారేగానీ ఫైల్యూర్సుకి తావే లేదక్కడ! దీని కంతటికి బాధ్యురాలు ప్రిన్సిపాలు ఇందిరాదేవిగారే!... ఆవిడ విద్య విషయంలోమాత్రం చాలా స్ట్రిక్టుగానే ఉంటుంది. ఆ కాలేజీని స్థాపించింది... అంత అభివృద్ధిలోనికి తీసుకుని వచ్చింది ఆవిడేనాయే!... ఆ కాలేజీతో పాటే ఆవిడికికూడా చాలా గౌరవముంది. చుట్టుప్రక్కల గ్రామాలనుంచీ వచ్చి చదువుకునే ఆడపిల్లలకి హాస్టలుకూడా నడుపుతూంది. చుట్టూ పెద్ద అందమయిన తోట - మధ్యన కాలేజీ బిల్డింగు ... దానినిండా ఆడపిల్లలు తిరుగుతూవుంటే చూడటానికి కన్నులపండువులాగుంటుంది. ఆవిడకాలేజీ కాంపౌండులో కనిపిస్తేచాలు ... కుక్కిన పేనుల్లా క్లాసుల్లోకిదూరుతారుపిల్లలు. ఆవిడఒక్కసారి సింహగర్జన చేసిందంటేచాలు...పారిపోతారు పిల్లలందరూ క్లాసుల్లోకి ... తోక ముడుచుకొని జంతువులు గుహల్లోకి దూరినట్టుగా ...ఆవిడ ఫైనల్ క్లాసులకి ఇంగ్లీషు తనే చెబుతుంది. ఆవిడ క్లాసుకి వెళ్ళి పాఠం చెబుతూంటే ... అంతా ముగ్ధులయిపోయి వింటారు నాగస్వరానికి పాముల్లా. ఆవిడ పైకి ఎంత గంభీరంగా కనిపించినా .... పాఠం చెప్పేటప్పుడు మాత్రం తన్ను తాను మరిచిపోయి ... పిల్లల్ని నవ్విస్తూ, కవ్విస్తూ, సంతోషంతో, ఆనందంగా

గింది సినిమా రీలులా!

నేటికి యిరవై సంవత్సరాల క్రితం మాట! తను కాలేజీలో యస్. యస్. సి. చదువుతుంటూన్న రోజులవి. ఆ రోజుల్లోనే తమ ఊరి జమీందారుగారి అబ్బాయి సాగరుకూడా అక్కడే యం. ఎ. చదువుతూ ఉండేవారు. తన తండ్రికి ప్రాణస్నేహితుడి కొడుకు కావడంచేతనూ ఆ జమీందారుగారి ప్రోత్సాహం వల్లే తనుకూడా అక్కడ చేరగలిగింది. తనతండ్రి పేరుమోసిన ప్లీడరు. ఒకటి ధనవంతుడు. తను, తన అక్క యిద్దరేకావటం కావడంతో పెద్దగా చదివించాలన్న ఉద్దేశ్యంతో అక్కకి యం. బి. బి. యస్. చెప్పించారు. తను యం. ఏ. ప్యాసై అమెరికాలో రిసెర్చి చేసే రోజుల్లోనే అక్క ఆత్మహత్య చేసుకుందని తెలిసింది. తను ఎంతో బాధపడింది. హిందూదేశం వచ్చాకగానీ తనకి తెలియలేదు అక్క చావుకి కారణం. నాన్నే చెప్పారు. అక్క ఎవరో సుస్మిమ అతన్ని లవ్ చేసిందని, తను మరొకరినితో పెళ్ళి నిశ్చయం చేశారని...ఏదో మింగిచచ్చిపోయిందని తెలిసింది.

నాన్నగారికి తనని సాగర్‌కి యివ్వాలన్న ఉద్దేశ్యం గట్టిగానే ఉంది. అందుకే అతనితో అక్కడికి పంపడానికి నిశ్చయించిన కారణం కూడాను. అతనే తనని లేడీస్ హాస్టల్లో కూడా చేర్పించాడు. ప్రతి ఆదివారమూ ... తన క్షేమం కనుక్కుంటూ ... సాయంత్రం పిక్చర్‌కో...నది ఒడ్డుకో తీసికుని వెడుతూండేవాడు. కావలసిన వస్తువు తెచ్చిపెట్టేవాడు.

సాగర్ .... పొడవైన మనిషి. ఎత్తయిన మనిషి. ఆకర్షణీయమయిన విగ్రహం! అతన్ని అంధుడంటే అసలు అక్కడ ఎవరూ నమ్మేవారు కారు. అజానుబాహువు. మంచి రంగు. నవ్వు మొహం. నిజానికి మొగవాళ్ళలో అంత అందమైనవాళ్ళని చూడలేదు. ఆ ఊళ్ళో ఉన్నప్పుడు అతను తనకు బాగానే తెలుసు. కాని వాళ్ళ వెళ్ళాక బాగా పరిచయమైంది అతనితో. ఆ పరిచయం కొన్నాళ్ళకి స్నేహంగాను ... ఆ స్నేహమే మరి కొన్నాళ్ళకి ప్రేమగాను పరిణమించింది. సాగరు ఏ ఆదివారమయినా రాకపోతే తన మనసు తహ తహలాడిపోయేది! ఆ రాత్రి ఉపవసించేది. పన్నెండు లంఘణాలు చేసినంత నీరసపడేది మర్నాటికి?

"అబ్బ! సాగర్..రోజూ ఆదివారాలే అయితే ఎంత బాగుంటుంది?" అనేది తను అతనురాగానే... చేటంత మొహంతో.

"అప్పుడు ఆనందానికి విలువేఉండదు ఇందిరాదేవీ! చీకటి తర్వాత వచ్చే వెన్నెల చాలా ప్రకాశంగా ఉంటుంది. పున్నమ చంద్రుని కోసం నెల రోజులు చకోరాలు విరహాగ్నితో దగ్ధమైపోతూ తపస్సు చేస్తాయి. విరహం తర్వాతవచ్చే ప్రేమకే విలువ యెక్కువ. ఆ అమృతఘడియల్లో, మధుర క్షణాల్లో ఆవిలువలు ద్విగుణీకృతానందాన్నిస్తాయి. అప్పుడు అవి తమని అతనికి సమర్పించేసుకుంటాయి.

"ఒకప్పుడు మేఘావృతమయిన చంద్రుని దర్శనమేలేక ఆ విరహాగ్నిలో కృంగి, కృశించి.. వాడి వడిగ జీవితాంతం చేసుకోవడం కూడా... అవీ అనుభూతి కలుగుతుందా?" అంతే ఆ పుష్పానికి కావలసిందంతేనుంది? తన ప్రియునికోసం ఆత్మార్పణం చెయ్యడంలోనే ఆనందముందేమో ఎవరు చెప్పగలరు?... అన్నాడు హాస్యంగా ఆమె కళ్ళల్లోకిచూస్తూ.

"ఏమిటోయ్!... ప్రేమపాఠాలు నూరిపోస్తున్నట్లున్నావు!... ప్రేమించడం తెలియని నువ్వు కూడా! పాఠాలు నేర్పకేమే!" ... అని పకపకనవ్వడం ప్రారంభించాడు హాస్యంగా మోహనరావు అతని భుజంమీద చేయివేసి. ఇందిరకేసి చూస్తూ.

ఇందిర అతని చేష్టల్ని, మాటల్ని వింటూ తెల్లబోయి చూస్తూంది మోహనరావుకేసే.

"వీడు ఉత్త పిరికివాడు. మిస్ ఇందిరాదేవీ! చిన్నప్పటినుండి అంతే! ఎంతసేపు భావుకలోకంలోనేగానీ... నోరు విప్పలేడు. వీడో పెద్ద హీరో అనుకుంటున్నావేమో!" అన్నాడు ఇందిరతో గొప్పగా, ముక్కులోంచి, నోట్లోంచి సిగరెట్టుపొగ గుప్పుమని వదులుతూ ఉక్కిరి బిక్కిరి అవుతూను.

"పోనిలేవోయ్! ఇందిర నన్ను హీరోనని అనుకోకపోయినా... నిన్నుమాత్రం తప్పకుండా విలన్ అనుకుంటుందిలే!..." అన్నాడు సాగర్ అతనిమీద దెబ్బకొట్టాలనే ఉద్దేశ్యంతోనే!

ఆ సిగరెట్టుపొగ గొంతుకలోకి వెళ్ళి దగ్గింది ఇందిర ఖంగు ఖంగు మంటూను.

"నాయనా!...మన మల్ని ఉక్కిరిబిక్కిరి చేసేస్తున్నావు!" నీ సిగరెట్టు తాగడం కాదుగని! అన్నాడు కాస్త మొహం చిట్లించుకుని సాగర్.

"పొగ త్రాగనివాడు దున్నపోతయి పుట్టున్." అన్నాడు గిరీశం తెలుసా! ఈ పొగ... 'ధూమ సంహారం' చేస్తుందోయ్! డీలో ఉన్న మజా నీకేం తెలుసు! అటువంటి తెలియదిక్కు..." అని పకపకమని నవ్వడం మొదలెట్టాడు. అతను నవ్వితే చాలాసేపు నవ్వుతాడు. చాలాగట్టిగా నవ్వుతాడు. ఎంత దూరాన ఉన్నా అతని నవ్వుని ఇటే గుర్తుపట్టెయ్యవచ్చు...తెరలు తెరలుగా నవ్వాడు అందుకే అతను రాగానే సాగర్ యింక అక్కడుండడు ..ఇంక క్షణమించి రాగాన వుండడు లేచాడు సాగర్. సాగరుతోపాటే తనూ వచ్చేసింది. గానీ...అతని మాటలు తన చెవుల్లో మారు మ్రోగుతున్నాయి. ప్రేమించ రాదు. ప్రేమించడం చేతగాని నువ్వుకూడా!...నిజం నిజం...ప్రేమించడం చేతగాని పిరికివాడే సాగర్ అనిపించింది అప్పట్లో తనకి. మెరిసేవన్నీ బంగారమనే అనుకుంది. ఆ ధూమసందేశం, నిజంగానే తనకేదో... సందేశ మిచ్చినట్లయింది. ఎంత అంతరార్థంగా మాట్లాడతాడు. ఎంతవాళ్ళని ఇట్టే పరిచయం చేసేసుకుంటాడు. కాదు కాదు స్నేహం చేసేసుకుంటాడు. నిమ్మీ, పుష్ప, శాంతి అందరూ కూడా అతనంటే పడిఛస్తారు. తన గ్రూపు వాళ్ళందరూను తన గ్రూపుకూడా అదేగా!...తనని కాలోస్త్రబెట్టి రాత్రింబవళ్ళు నూరిపోసేవాడు. న్యాయానికి తనకి ఫస్టుక్లాసు రావడానికి కారణం అతనేనని ఒప్పుకోక తప్పదు. మంచి వక్త, విమర్శనాశక్తి చాలా యెక్కువ, తనకి మనిషిగా కావలసిన పరిజ్ఞానమంతా నేర్పింది అతనే. తనని మీటింగులకని, క్లబ్బులకనీ, సినిమాలకనీ తీసికెళ్ళి రంగుల రాట్నంలా త్రిప్పేసి ప్రపంచమంతా చూపించేవాడు. తనకక్కడున్న సంవత్సరంలోనూను. అంత చిన్న వయస్సులోనూ అతనికి అంత ప్రపంచ జ్ఞానమెలా వచ్చిందో తల్చుకుంటే తనకిప్పటికీ ఆశ్చర్యంగానే ఉంటుంది. తను అప్పుడే పుట్టినట్టుగా ప్రపంచంలో కళ్ళు విప్పింది. మొగ్గ విచ్చినట్టుగా. తను మోహన్‌తో చనువుగా ప్రారంభించాక సాగర్ ఎలాగూ రావడం తగ్గించేశాడు.

సాగర్‌ది చాలా గంభీరమైన హృదయం! అతని హృదయంలో అగ్నిపర్వతాలే ప్రజ్వలిస్తున్నాయో, హిమపర్వతాలే కరుడుగట్టుకు పోయాయో, ఎవ్వరూ గ్రహించలేరు. ఆమెమీద అతనికున్న ప్రేమ వాహిని అంతర్వాహినిగానే అంతర్గతంలోనే అణిగిపోయింది. అతను తన భవిష్యత్తుని గురించి



# తూరుపు

ఉర్దూ : మఖ్దూం మొహియుద్దీన్

తెలుగు : గజ్జల మల్లారెడ్డి



మెంరకుతనం ముసికితనం
నియమలేని అజ్ఞానం
ఆకలికీ రోగాలకు
ఆటపట్టు ఇది తూరుపు !
బ్రతుకులోన క్రొత్తదనం
ప్రభవించని చపుటిపత్ర
దయ్యాలకు దేవుళ్ళకు
ధర్మానికి ఖర్మానికి
సకల సనాతన ఛాందస
సంప్రదాయముల బానిస
చావుకెదురు చూచుతున్న
శతాబ్దాల కుష్ఠురోగి
కాళ్ళూ చేతులు డుల్లిన
కబంధం ఇది తూరుపు
గుండెల్లో కొలిమి రగిలి
మండుతున్న క్షయవ్యాధి
అంత్యక్రియలకు నోచని
ఒక్క అనాథప్రేతం
పడమటి రాబందులకిది
పచ్చినెత్తు రోడుకూడు
ఒక నీరవ రుద్రభూమి
ఒక గమ్యంలేని ఆత్మ
భూతకాల వికృతభయద
భూత ప్రేతాల నెలవు
ఒక కరాళ కాళరాత్రి

ఒక్క పురాయుగ చిహ్నం
ఈ మృత్యు విహారలీల
ఇంకెంతో సేపుండదు
ఒక్క నవోజ్వల జగత్తు

ఉదయించే వేళయింది !
ఒక భవ్యసమాజసృష్టి
కావాహన జరుగురోంది !

మూలం : మఖ్దూం

---

అయిపోయారు. ఆ ఏడు చదువుపోయి తను కూడా ఢిల్లీలోనే కోర్సు పూర్తిచేసుకుని వచ్చేసింది యింటికి. అప్పటినుంచి ఐదారు సంవత్సరాలు కాలేజీలో లెక్చరరుగా చేసి ప్రిన్సిపాల్ అయిపోయింది. ఆ నాటి నుంచి యీ నాటి వరకూను సాగర్ కానీ తన పిల్లకానీ ఏమయిపోయారో తెలియదు తనకి. తను మాత్రం అవివాహితగానే ఉండి పోయింది జీవితాంతమూ ! ఒక్కసారి కళ్లు ప్రకాశించాయి.

"గుడ్ మార్నింగ్, మేడమ్ !"

మేడమ్ ఉలిక్కిపడింది. గత జీవిత విశేషాల నుంచీ మేల్కొంది. తన కంట్లో ఏదో నలక పడినట్లుగా కళ్ళజోడుతీసి రుమాలుతో తుడుచుకోవడం ప్రారంభించింది. వస్తూన్న దుఃఖాన్ని ఆపుకుంది ప్రయత్నిస్తూను.

'అరే ! ఎవరీ అమ్మాయి ?' ఆ అమ్మాయిని చూసి మరొక్కసారి ఉలిక్కి పడింది మేడమ్ ! ఆ అమ్మాయిని చూడగానే. అరే ! అచ్చుతనే. ఇరవై యేళ్ళ క్రింద ఇందిరే ! అలా రెప్ప వేయకుండా చూస్తూ ఉండిపోయింది తను ! తన పోత పోసిన విగ్రహాన్నే చూస్తూను.

"కూర్చోఅమ్మా !" అందామనే అనుకుంది. కానీ నోట్లోంచి మాట పెగిలి రావటం లేదు. చేత్తోనే కూర్చోమని సౌంజ్ఞ చేసింది. గుండె దడదడ కొట్టుకోవడం ప్రారంభించింది. శరీరమంతా ముచ్చెమటలూ పోసేస్తున్నాయి. ఏదో తెలియని బలహీనత ఆవహించింది. నోరు గట్టిగా పట్టేసినట్లయిపోతూంది ఎవరో. గుటకలు మింగుతూ కూర్చుంది.

ఈ ప్రవర్తన ఆ వచ్చిన అమ్మాయి రమణికి కూడా చాలావింతగా తోచినట్లుంది. ఎందుకో రమణి కూడాఒక్కసారి ఉలిక్కిపడింది ఆమెను చూడగానే. ఈవిడెవరు? ఎక్కడో బాగా తరుచుగా చూచిన మనిషి లాగే ఉంది. కాదు రోజూ చూస్తూన్న మనిషిలాగే ఉంది....ఎవరీవిడ ఆలోచనలతో యిద్దరూ మూగ భావాల్లో మునిగిపోయారు. వారిద్దరి మధ్య కాస్సేపు మౌనం రాజ్యం చేసింది.. ఇద్దరి హృదయాలు స్పందించుకుంటున్నాయి, మనస్సులు పరిచయాల్ని తవ్వుకుంటున్నాయి !

"మేడమ్ !... నా పోస్టును గురించి యేమాలోచించారు ?" ఆఖరికి వచ్చిన ఆ అమ్మాయి రమణి అడిగింది నోరు పెగల్చుకొని

"మే...డ...మ్ !... అబ్బా... ఆసలు వు

తన నెత్తిమీద పిడుగు పడ్డట్టయింది. అదే కొన్ని సంవత్సరాలనుంచీ, వేలకొద్ది విద్యార్థినుల తనను విడిపోతున్న ఆ పిచ్చి ఆ అమ్మాయి పిలుస్తూవుంటే పిడుగుపాటులా ఎందు కనిపించింది ... ఎందుకు పట్టు ... న్నటయింది. అశక్త తైరతో నొక్కినటయింది

"నీ... పే... రు... రమణి కదూ!..." అడిగిం దాపిని అప్లికేషన్ చూస్తూ.

"ఔనండి!" చాలా ముక్తసరిగా జవాబు ఇచ్చింది రమణి.

"మీ నాన్నగారు...?"

"కలెక్టర్!" ఈ ఊరు కొత్తగా ట్రాన్స్‌ఫర్ అయింది.

"పేరు! .."

"విద్యాసాగర్!"

"అరేతన విద్యాసాగరే! సాగర్! ఒక్క సారిగరాలు పట్టుతప్పిపోతున్నట్లని పించింది. ఇందిరాదేవికి.

"నీకింకా అన్నదమ్ములు ... అక్కచెల్లెళ్ళు ఉన్నారమ్మా !?

"లేరు. నా కెవ్వరూ లేరు. మా నాన్న తప్ప!

"మరి. మీ... అమ్మా!

"చచ్చిపోయిందట. నేను పుట్టగానే!..."

"ఆమాటలు తన హృదయానికి సమ్మెటపోటులా తగిలాయి!...నిజమే...నిజమే. తను భౌతికంగా బ్రతికే ఉన్నా...నైతికంగా ... చచ్చిపోయింది. ఆనాడే చచ్చిపోయింది. తన కూతురు పుట్టిననాడే.

"పాపం!...చచ్చిపోయిందా!"...అమాంతం ఇందిరాదేవి కన్నీ...వరించాయి!...

"ఏం? ఏమండీ! ... మా అమ్మ మీకు తెలుసా?...అడిగింది ఆశ్చర్యంగా రమణి.

"నేనేనమ్మా! మీ అమ్మని...నేనే!" అని బల్లమీద పడి వెక్కి వెక్కి ఏడవడం మొదలెట్టిం దావిడ.

"మీరా!...మీరా?...అమ్మా?...అమ్మా..."

"ఔనమ్మా! నువ్వే నా కూతురివి," తల పైకెత్తి ముద్దుపెట్టుకుంది. ఆ అమ్మాయి చేయిపట్టుకుంటూ.

"వొద్దు మేడమ్! వొద్దు!...నా తల్లి చచ్చి పోయింది.

చచ్చిపోయిన తల్లి కూతురినే నేను. అమ్మ అన్న పేరుకి కళంకం రాకూడదు!...ఇప్పుడు జ్ఞాపకం వస్తూంది. నాన్నగారి పడకగదిలో మంచం ఎదురుగా వ్రేలాడుతూన్న ఫోటోమీదేనవి. నిర్జీవమయినాల ఛాయా చిత్రాన్ని అమ్మగా యిన్నాళ్ళూ ఆరాధించగలిగాను!... నాకు తెలియని తల్లి చని పోయింది. తెలిసిన నాన్న నా తండ్రికాదు. ఆయన నాపుండు చూపెంచింది. కేవలం దయా, సానుభూతేనని... ప్రేమకాదని తెలుసుకున్నాను. నా అదృష్ట జీవితాన్నుంచి ఒక సత్యాన్ని గ్రహించాను. నేను ప్రేమానురాగాలుగల తల్లిదండ్రుల ప్రేమ పాత్రిక్కలో పెరగలేదు. ఆయన ఒక మహాత్ముడు! నా తల్లికోసం... నా కోసం! వివాహం చేసుకో కుండా తన జీవితాన్ని త్యాగం చేశారు!" అని బల్లమీద తలపెట్టుకుని వెక్కివెక్కి ఏడ్చింది రమణి.

ఇందిరాదేవి కుర్చీలోనుంచి గబగబా లేచి వచ్చింది. "ఔను!... నేను తప్పుచేశాను!...నేను చేసిన తప్పుకి ఆయన జీవితాన్నికూడా బలితీసుకున్నాను. అందుకే అన్ని ఐశ్వర్యాలూ, అవకాశాలూ ఉండీకూడా ఆఖరికి కన్నకూతురినికూడా... దూరంచేసుకుని కడుపుకోత అనుభవిస్తూ ఈ ఇరవై రెండు సంవత్సరాలనుంచీ తీరని శిక్షని అనుభవిస్తున్నాను!... పద యింటికి నీతో వచ్చి ఆయన కాళ్ళమీదపడి క్షమార్పణ కోరుకుంటాను అంది ఆ అమ్మాయిని వోదారుస్తూ.

రమణి ఉలిక్కిపడి లేచింది

"వొద్దు...వొద్దు .. నాతో అక్కడికి ఆయన దగ్గరకి రానేవద్దు! ఆయనకి సంవత్సరంన్నర నుంచి హృద్రోగం పట్టుకుంది. ఇప్పుడు గనక హఠాత్తుగా మీరు వచ్చినట్లయితే ఆయన గుండే ఆగిపోతుంది! ... ఆయన మనల్ని ఎప్పుడోనే క్షమించారు! ఆయన క్షమించక పోయినట్లయితే మీ నేరమైన నన్ను తన భవిష్యత్ జీవితాన్ని నాశనం చేసుకుని నన్ను కడుపులో పెట్టుకుని కాపాడి ఉండరు! నాకు విద్యాబుద్ధులు చెప్పించి యింతదాన్ని చేశారు. ఇంక వివాహం చేద్దామనుకున్నారు...కానీ...నేను ప్రేమించిన వ్యక్తితో... చెయ్యడానికి వీలులేక పోయింది నాన్నగారి డైరీలో ఉంది...అతను...అతను నేను ప్రేమించినతను... నా స్వంత తండ్రి ... 'మోహన్‌రావుగారి ధార్యకు పుట్టిన పెద్దకొడుకు అమరేంద్ర ... రమణి అన్న. ఎలా చెయ్యను? ఈ విషయం రమణికి ఎలా చెప్పడం?' ... అని వ్రాసుకున్నారు. ఆ డైరీలో ముందు మీ ఫోటో తరువాత నాది... ఆ తరువాత మోహన్‌రావుగారి ఫోటోలు ... అతికించి ఉన్నాయి ... నా జన్మ వృత్తాంతమంతా అందులో ఉంది ... నాన్నగారు ... ఇంకెన్నాళ్ళు బ్రతకరు! డాక్టరుగారు చెప్పారు...అందుకే చని పోయే ముందు...సన్యసించాలని ఎల్లుండే రమణాశ్రమానికి వెళ్ళిపోతున్నారు. ఆయన ఆస్తినిగానీ. ఐశ్వర్యాన్నిగాని ఇంక నాకు అనుభవించాలని లేదు. అందుకే ఈ లెక్చరర్ పోస్టుకి అప్లికేషను పెట్టుకుని యిన్నిసార్లు ఈకాలేజీ చుట్టూ తిరిగాను!... ఇంకిప్పుడు నాకీ లెక్చరర్ పోస్టుకూడా అక్కరలేదు. నాన్నగారి పేర అనాధ శిశుశరణాలయం స్థాపించి నా జీవితాన్నికూడా వాళ్ళకోసమే త్యాగం చేస్తాను. మీరు నాకు చేసిన అన్యాయానికి నేను మిమ్మల్ని ఎన్నటికీ క్షమించలేను!..." అని ఆవిడ చేతిని విదిలించుకుని గిరుక్కున తిరిగి చూడకుండా చరచరా నడిచి వెళ్ళిపోయింది రమణి.

"ర . మ . ణీ!" ... ఒక్కసారి నోరు కదిలింది. వెళ్ళిపోతూన్న తన కూతురిని చూస్తూ స్థాణువులా నిలబడిపోయింది ఇందిరాదేవి. నడుం విరిగిపోయి నట్లనిపించింది. కుర్చీలో కూలబడి పోయింది. అరవై సంవత్సరాల ముదిపగ్గులా అయిపోయింది అక్షణంలోనే. ఆ కళ్ళు నిర్జీవంగా ప్రపంచాన్ని చూడడం మానేశాయి. మనస్సు శిథిలమైపోయింది. ఇన్నాళ్ళబట్టీ ఎదురుచూసిన ఆశాలత ముక్కలు ముక్కలయిపోయి నేలమీదపడి గాలిలోకి కొట్టుకుపోతూంది. తన జీవితమూ, చదువూ. మోహన్‌రావు ..నా కళ్ళముందు గిర్రున తిరిగాయి. ఏదో తెలియని కసి. కోపం హృదయాన ఒక్కసారి మండింది భగ్గున. తన గదిలోకివెళ్ళి పడకకుర్చీలోపడి భోరుభోరున ఏడ్చింది. ఆమె హృదయం! ఆమె చెవుల్లో .. అమ్మా! అమ్మా! అని అనాధబాలుర ఆక్రందనలు మారు మ్రోగాయి, తన బాలుపమూగి తననేదో అడుగుతున్నారు. రమ్మంటున్నారు. పిలుస్తున్నారు.

అంతే! వెంటనే లేచి ఇందిరాదేవి తన ప్రిన్సిపాల్ పదవికి రాజీనామా యిచ్చేసి, తన ఆస్తంతా తన కూతురు స్థాపించబోయే అనాధ శిశు శరణాలయానికి రాసేసింది. తన శిక్షాస్మృతిగా తనుకూడా తన శేషజీవితాన్ని గడపడానికి రమణాశ్రమానికి వెళ్ళిపోయింది ఆనాడే ఇందిరాదేవి. యవ్వనంలో తను చేసిన నేరానికి శిక్ష ఈ వృద్ధాప్యంలో అనుభవించవలసి వస్తూంది! ఈ శిక్షకి తను. తన కూతురు. సాగరు ముగ్గురూ ఆహుతి అయ్యారు.

★

